بِسْمِ اللّٰهِ الرَّحْمٰنِ الرَّحِیْمِ نَحْمَدُهٗ وَنُصَلِّی عَلٰی رَسُوْلِهِ الْكَرِیْمِ وَعَلٰی عَبْدِهِ الْمَسِیْحِ الْمَوْعُوْدِ

# Summary of Friday Sermon Huzur-e-Anwar 04.03.2016 (Telugu)

**సంప్రదింపుల కొరకు ధార్మికంగా మెరుగ్గా యున్న నమాజులను క్రమం తప్పకుండా చదివే వ్యక్తులను ఎంపిక చేయాలి. కొద్ది ప్రాంతములో పెద్ద సంఖ్యలో అహ్మదీయులు యుంటున్న రబ్వా, ఖాదియాన్ వారికి ఈ కోణంలో ప్రత్యేకంగా సూచించదలచితిని. కొద్ది కొద్ది దూరములోనే మస్జిదులు యున్నవి, అక్కడ మస్జిదులను జనావాసాలుగా మార్చుము.**

*హజ్రత్ అమీరుల్ మొమినీన్ ఖలీఫతుల్ మసీహిల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తాలా బినస్రిహిల్ అజీజ్ 04.03.2016 తేదీన మస్జిద్ బైతుల్ ఫుతూహ్ - లండన్‌లో ప్రసంగించిన ఖుత్బా జుమా సారాంశము*

తషహ్హుద్, తఅవ్వుజ్, తస్మియ, సూర ఫాతిహా పఠనానంతరం హుజూరె అన్వర్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ ఇట్లు ప్రసంగించిరి.

హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ద్వారా విని హజ్రత్ ముస్లిహ్ మౌవూద్ రజియల్లాహు తఆలా అన్హు ప్రస్తావించిన పలు సామెతలను, కథలను గత కొన్ని జుమాల ఖుత్బాలలో నేను తెలుపుచున్నాను. నేడు కూడ నేను వాటిని ఎంపిక చేయగా ఉపఖండం భారత పాకిస్తాన్‌లోని ఆ ప్రాచీన సామెతలు, కథలు నేటికి కొనసాగడానికి కారణం హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం అని ఆలోచన కలిగెను. జమాఅత్ సాహిత్యములో ఇవి లేనిచో ఎక్కడో సమాధి అయిపోయేవి. ఈ ఆధునిక యుగంలో అవి ఎవరికి తెలిసేది కాదు. ఇవి కేవలం కథలే కాదు, నిజమైన సంఘటనలు కూడ. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఉపదేశములు కూడ చేసిరి. కొన్ని చోట్ల హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం కొన్ని విషయముల వైపు దృష్టి మళ్లించేవారు. బాహ్యములో సామెతలు అయినను వాటిలో కూడ సంస్కరణ కోణమును మన ముందు ప్రవేశపెట్టేవారు. ఇటువంటిదే ఒక సామెత తెలుపుచున్నాను. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం ఒక పువ్వులు విక్రయించే స్త్రీ సామెత తెలుపేవారు. ఆమెకు ఇద్దరు కుమార్తెలుండిరి. ఒకరి వివాహము కుమ్మరి వ్యక్తితో కాగా రెండో కూతురు వివాహము తమ జాతి గృహములో అయ్యెను. మేఘాలు కమ్ముకోగానే ఆమె ఆందోళన చెందుచు తిరిగేది. ఏమైనదని ప్రజలు అడగగా నా ఒక కూతురు చని పోయినదని అనేది. అనగా వర్షము కురిసినచో కుమ్మరి వారి వ్యాపారము నాశనమయ్యేది. వర్షము కురవనిచో పువ్వులు విక్రయించే వారి గృహముండదు. ఎందుకనగా వర్షము పడనిచో పువ్వులు మొ॥ వెలిసేవి కావు. చాలా తేలికైన ఈ సామెతను తెలుపుచు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఇట్లనేవారు. ఖాదియాన్‌లోని ఇద్దరు వ్యక్తుల మధ్య విభేదము ఏర్పడెను. స్నేహితులు నచ్చచెప్పిరి. కాదు, మేము అంగ్లేయుల న్యాయస్థానమునకు వెళ్లెదమని ఇద్దరనిరి. పరస్పరము ప్రభుత్వ న్యాయస్థాణములో వాజ్యము వేసిరి. వాజ్యమునకు హాజరు కావలసివచ్చినప్పుడు వారు స్వయముగా లేదా వారి ప్రతినిధి హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం సేవలో వచ్చి దుఆ చేయగలరని అనేవారు. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఇట్లనేవారు. ఇద్దరు నా అభిమానులే, వారితో సంబంధము కూడ గలదు. ఎవరు ఓడిపోవాలని ఎవరు గలవాలని నేను దుఆ చేయను. సత్యవంతుడే విజయం సాధించాలని నేను దుఆ చేయగలను. న్యాయస్థానమునకు మానవుడు వెళ్లడం సక్రమమే. కాని పరస్పరం కూర్చొని మిత్రుల మధ్య తీర్మానించగలిగినచో, కలిసి కూర్చొని మధ్యవర్తి ద్వారా పరిష్కారము జరిగే అవకాశమున్నచో న్యాస్థానమునకు వెళ్లకూడదు, మొండి వైఖరి అవలంభించకూడదు. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం కూడ ఈ పద్ధతిని ఇష్టపడలేదు. మొండితనము మంచిది కాదు. అందుకే మొండితనము నుండి దూరముండవలెను. దుఆ కొరకు చెప్పి ఇమామ్‌ను ఇబ్బందికి గురి చేయకూడదు. ఇద్దరు అహ్మదీయులైనచో ఎవరి కొరకు అతడు దుఆ చేయవలెను, ఎవరి కొరకు దుఆ చేయకూడదు.

మరో విషయము అనగా తల్లిదండ్రులను గౌరవించు, మర్యాదగా చూసుకొను వైపు అల్లాహ్ తఆలా మన దృష్టి మళ్లించెను. ధార్మిక విషయములు, అల్లాహ్ తఆలా ఆదేశములు తప్ప మిగతా విషయములలో తల్లిదండ్రుల విధేయత వహించవలెను. వారి హక్కులు చెల్లించవలెను. ధార్మిక విషయము ఎదురైనప్పుడు నిస్సందేహముగా నేను మిమ్ములను గౌరవించుచున్నాను, కాని అల్లాహ్ తఆలా విషయమైనందున నేను ఈ విషయమును నమ్మలేను అని తల్లిదండ్రులకు చెప్పవలెను. హజ్రత్ ముస్లిహ్ మౌవూద్ (రజి) ఇట్లనిరి. తన తల్లిదండ్రులతో మంచిగా వ్యవహరించుట ప్రతి మానవుని కర్తవ్యము. వారి పట్ల అవిధేయత వహించకూడదు. కాని అనేక యువకులు తమ తల్లిదండ్రులను గౌరవించరు. వారి హక్కులను పట్టించుకోరు. విచారమేమనగా సంతానములో ఒకరికి మంచి పదవి లభించినచో తన పేద తల్లిదండ్రులను కలిసేందుకు కూడ సిగ్గుపడును.

ఒక సారి హజ్రత్ ముస్లిహ్ మౌవూద్ (రజి) ఇట్లు తెలిపిరి. కొందరు విద్యావంతుల లేదా ఉపన్యాసకుల ప్రసంగాలను తాత్కాలిక ఆనందము పొందుటకు మాత్రమే విందురు. ఈ విషయములో హజ్రత్ మసీహ్ మౌవూద్ (అ) కూడ ఇట్లు తెలిపిరి. సమావేశములలో ఫలానా వ్యక్తి ప్రసంగము మంచిగున్నది వినాలని రాకూడదు. ఆ సమావేశములలో ఏమి మాట్లాడుచున్నారు, ఎలా లబ్ధి పొందాలని ఆలోచించవలెను. కాని కొందరు ఉపన్యాసకుని లోతును అర్థము చేసుకోలేరు. విషయములోని లోతును గాని, ఉపన్యాసమును గాని అర్థము చేసుకోరు. కేవలం తాత్కాలిక ఆనందము పొందుటకు వచ్చెదరు. ఇదే విధముగా భావాలను రేకెత్తించే రీతిలో అనర్గలంగా కొందరు ఉపన్యాసకులు ప్రసంగింతురు లేదా ప్రసంగించుటకు ప్రయత్నింతురు. వివిధ స్వరములు తీయుదురు, కృత్రిమంగా దుఃఖమును కలిగించుటకు ప్రయత్నింతురు. ఇటువంటి ఉపన్యాసకుని గురించి తెలుపుచు ఇట్లనిరి. హజ్రత్ మసీహ్ మౌవూద్ (అ) ఒక ఉపన్యాసకుని గురించి తెలిపేవారు. అతడు ప్రసంగము కొరకు నిలిచెను. అతని అంశము చాలా దుఃఖకరముగా యుండెను. ఒక వ్యక్తి వచ్చి నిలిచెను. అతడు వ్యవసాయదారుడైనందున అతని చేతిలో ఒక కట్టె యుండెను. అక్కడ కూర్చున్న వారందరిపై అతని ఉపన్యాసము ప్రభావము చూపలేదు. కాని ఆ వ్యవసాయదారుడు కొద్ది సమయము తరువాత రోధించడం మొదలు పెట్టెను. నా ఉపన్యాసము వలన ఇతడు రోధించుచున్నాడని ఉపన్యాసకుడు భావించెను. ఎంత ప్రభావము పడెనో ప్రజలకు తెలుపుటకు ఏ విషయము నీపై ప్రభావము చూపినదో తెలుపుమని అతడితో అనెను. నిన్న నా బర్రె దూడ కూడ ఇలాగే అరిచి అరిచి చనిపోయినది. మీ స్వరము విని నాకు అదే గుర్తుకొచ్చినదని వ్యవసాయదారుడు తెలిపెను. నా ఉపన్యాసము విని రోధించుచున్నాడని భావించిన ఉపన్యాసకుడు విషయమును అర్థము చేసుకొనెను. అతని దర్శన, కృత్రిమ విషయము అతని భ్రమను తొలగించెను. మనకు వ్యతిరేకంగా మాట్లాడుచున్న మౌల్వీల ఉపన్యాసములు వినినచో పూర్తిగా ఇటువంటి స్వరములే వినిపించును.

హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంను విశ్వసించే అనుగ్రహము అల్లాహ్ తఆలా మనకు కల్పించడం మన అదృష్టము. లేనిచో ఇస్లాం పేరున పీఠాధిపతులు తెరిచిన దుకాణములకు మనము బలైపోయేవారము. పవిత్ర ఖుర్ఆన్‌ను నిశితంగా పరిశీలించవలెను. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం విశ్లేషణలను చదవవలెను. ఇంకా హజ్రత్ ముస్లిహ్ మౌవూద్ (రజి) కూడ విశ్లేషణలు వ్రాసిరి. వివరణలు గలవు, పలు సూక్తుల విశ్లేషణలు గలవు, వాటిని చదవవలెను. స్వయముగా శ్రద్ధతో ఆలోచించవలెను. పవిత్ర ఖుర్ఆన్ నుండియే విద్య, విజ్ఞాన విషయములను అన్వేషించుటకు మనము ప్రయత్నించవలెను.

మేము విద్యను అభ్యసించినాము, ఇదే చాలా ఎక్కువ, మరో విషయము అవసరము లేదు, ఎలాంటి అనుభవము అవసరము లేదు, ఇతరులతో సలహా తీసుకునే అవసరము లేదని కొందరు భావించుచున్నారు. కాని విద్యతో పాటు అనుభవము ఎంతో అవసరము. ఒక వ్యక్తి కేవలం పుస్తకము చదివి వైద్యుడు కాదలచినచో చాలా కష్టము, ఎంతో అసంభవము. ఉదా॥ వైద్యములో వైద్య పుస్తకములు చదివిన తరువాత ఒక అనుభవజ్ఞుడైన వైద్యునితో కలిసి రోగలను పరీక్షించి చికిత్స చేయుట చాలా అవసరము. కనుక ఒక వైద్యుడు పుస్తకములను చదివి ఒక నిపుణునితో కలిసి రోగులను పరీక్షించి చికిత్స చేయవలసిన అవసరమున్నది. అందుకే వైద్యులకు చదివిన తరువాత కళాశాలలో నిపుణులైన వైద్యులతో కలిసి ప్రాక్టికల్స్ కూడ నిర్వహించబడును. ఇలా జరగనిచో

అనుభవము రాదు. ఏమి నేర్చుకోలేరు. విద్యాభ్యాస కాలములో అనుభవము చేసినదే మాత్రమే సరిపోదు. ఏది ఏమైనప్పటికి వైద్యునికి వైద్యము ఆచరించడం మోదలు పెట్టినప్పుడే లాభదాయకమగును. లేనిచో విద్యఎలాంటి లాభము చూపదు. జమాఅత్ వ్యవస్థ, ఖిలాఫత్‌తో సక్రమంగా గట్టి పద్ధతిలో సంబంధమున్నప్పుడే ఒక అహ్మదీయుని విశ్వాసము రక్షించబడును. దూరముగా కూర్చొని కూడ ఈ బంధమును కొనసాగించుటకు కొన్ని సాధనాలను ఉపయోగించవలెను. హజ్రత్ ముస్లిహ్ మౌవూద్ (రజి) ఈ సామెతను తెలుపుచు ఒక చోట ఇట్లనిరి. వేరుతో సంబంధము లేనంత వరకు జామఅత్ సభ్యులు జమాఅత్ విషయములలో ఎన్నిడు ప్రగతి చెందలేరు. ఈ కాలములో బంధమును ఏర్పాటు చేయుటకు పత్రికలు చాలా మంచిగా ఉపయోగపడును. మానవుడు ఎక్కడ కూర్చున్నను అతనికి జమాఅత్ పత్రికలు అందినచో అతడు సమీపములోనే కూర్చున్నట్లు అనిపించును.

ఈ కాలములో ఇంకా సౌలభ్యమును అల్లాహ్ తఆలా మన కొరకు ఏర్పరచెను. ఒకటి శిక్షణ, ఖిలాఫత్‌తో దృఢమైన సంబంధము కొరకు ప్రతి అహ్మదీ ఎమ్.టి.ఏ. వినవలసిన అవసరమున్నది. దీని అలవాటు చేసుకోవలెను. రెండవది ప్రచారము కొరకు ఎమ్.టి.ఏ., వెబ్ సైట్ ప్రసారములు యున్నవి. వాటిని ఇతరులకు చూపవలెను. తమ మిత్రులతో కలిసి కూర్చొని కొన్ని సార్లు అవకాశము లభించినప్పుడు చూడవలెను. వారికి పరిచయం చేయించవలెను. మేము ఎమ్.టి.ఏ. ద్వారా ఖుత్బాలను వినడం మొదలు పెట్టినప్పటి నుండి జమాఅత్‌తో మాకు దృఢమైన సందబంధము ఏర్పడినదని నాకిప్పటికి చాలా ఉత్తరములు వచ్చుచున్నవి. కనుక నేడు ఎమ్.టి.ఏ., ఇలాగే జమాఅత్ వెబ్ సైట్ alislam కూడ చాలా మంచి సాధనాలు. ఇవి హజ్రత్ మసీహ్ మౌవూద్ (అ) సందేశమును అందించుటకు కారణాలగును. ప్రతి అహ్మదీయుని శిక్షణ, అతన్ని ఖిలాఫత్‌తో జోడించుటకు మంచి సాధనాలు. కనుక వీటితో సంబంధము ఏర్పరచు కొనుట ప్రతి అహ్మదీయుని కర్తవ్యము.

తమ సంస్కరణ జరగాలని, ఇస్లాం ఆదేశమును పాటించాలని కొందరు ఆలోచింతురు. ప్రత్యేకంగా క్రమం తప్పకుండా నమాజులు చదవాలని నమాజ్ గురించి ఇటువంటి కోరిక కోరుదురు. కాని కోరిక యున్నను తరువాత సోమరులైన వారి సహవాసములో పడి ఫలితముగా సోమరులగుదురు. ఈ ప్రభావము తెలియకుండానే పడుచుండును. సంప్రదింపుల కొరకు ధార్మికంగా మెరుగ్గా యున్న, నమాజులను క్రమం తప్పకుండా చదివే వ్యక్తులను ఎంపిక చేయాలి. కొద్ది ప్రాంతములో పెద్ద సంఖ్యలో అహ్మదీయులు యుంటున్న రబ్వా, ఖాదియాన్ అహ్మదీయులకు ఈ కోణంలో ప్రత్యేకంగా సూచించదలచితిని. కొద్ది కొద్ది దూరములోనే మస్జిదులున్నవి, అక్కడ మస్జిదులను జనావాసాలుగా మార్చుము. జమాఅత్ గురించి దుష్ట ఆలోచనలు గల వ్యక్తులు కూడ యుందురు. వారితో దూరముండుటకు ప్రయత్నించవలెను.

సామాన్యముగా ప్రతి చోట ప్రతి అహ్మదీ సోమరులైన వ్యక్తులతో కలిసియుండే బదులు క్రియాశీలకం (Active) గా యున్న వ్యక్తులతో కలిసియుండవలెను. వారితో సంప్రదింపులు జరపవలెను. ఈ సంబంధము కొనసాగినప్పుడు చురుకైన వ్యక్తుల సంఖ్య పెరుగును, అనంతరం సోమరులు కూడ చురుకైన వ్యక్తులుగా మారుదురు.

హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం సమావేశములో ఒక సారి ఒక వ్యక్తి వచ్చి ఇట్లనెను. నేనొక మహిమ చూడదలచితిని. నాకు ఫలానా మహిమ చూపినచో నేను మిమ్ములను విశ్వసింతును. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం అతనికిట్లు సమాధానమిచ్చినట్లు నాకిప్పటికి గుర్తున్నదని హజ్రత్ ముస్లిహ్ మౌవూద్ (రజి) తెలిపిరి. ఒక ప్రదర్శన చూపుటకు అల్లాహ్ తఆలా దొమ్మరివాడు కాదు. అతని ప్రతి కార్యము వివేకముతో కూడినదైయుండును. మీకు క్రొత్త మహిమ చూపటుకు ఇంతకు ముందు చూపబడిన మహిమలతో మీరు పొందిన లబ్ది ఏమిటి ? ఈ నిష్ప్రయోజన మాటలకు అల్లాహ్ తఆలా ఎలాంటి ప్రాధాన్యత ఇవ్వడు. గణించలేని సంకేతములు గలవు. సత్య స్వభావము కలిగియున్నవారికి అవి సరిపోవును.

ప్రాపంచిక పనులు నిష్ఫలితము కానప్పుడు ప్రవర్తన, ఆధ్మాత్మిక పనులు నిష్ఫలితమగునని ఎలా భావించగలము. కష్టపడి ప్రయత్నము చేసినచో ఫలితములను రాబట్టుట మన అధీనంలో యున్నది. ఫలితము మంచిగా వెలువడనప్పుడు మన పనిలో లోపమున్నదని భావించుము. ప్రతి పని ఫలితములు నిర్ణీత రూపంలో

మన ముందుకు వచ్చే విధముగా ప్రయత్నము చేయవలెను. ఈ ఫలితములు మన ముందుకు రానంత వరకు మనము విశ్రాంతిగా కూర్చొనకూడదు. మేము చాలా ప్రార్థన చేసినాము, కాని మా లక్ష్యములు నెరవేరలేదు. మా దుఆలు ఆమోదించబడలేదని కొందరు వ్రాయుదురు. ఎంత వరకు చేరవలెనో వారంత వరకు చేరలేదు లేదా గమ్యమును నిర్ణయించుకున్నారు కాని తప్పుదోవ పట్టినారని ఇటువంటివారు గుర్తుంచుకోవలెను. సరియైన మార్గము అవసరమున్నట్లే అంతే కష్టపడవలెను కూడ అని గ్రహించవలెను. కనుక ఆధ్యాత్మికత పొందుటకు, అల్లాహ్ తఆలా సామీప్యము, దుఆల ఆమోదము కొరకు తమ పద్ధతిని చూడవలసిన అవసరమున్నది. తమను సంస్కరించుకోవలసిన అవసరమున్నది, పరిశీలించుకోవలసిన అవసరమున్నది. ఎలా సంస్కరించుకొంటున్నారో తమ మనసును పరీక్షించవలెను. తమ ప్రార్థనలను గమనించవలసిన అవసరమున్నది. అల్లాహ్ తఆలా సర్వ ఆదేశములను పాటించవలసిన అవసరమున్నది. మన కర్మలు ఎలా యున్నవని తమ కర్మలన్నిటిని చూడవలసిన అవసరమున్నది. తమ ఆలోచన, తెలివిని సరిదిద్దవలసిన అవరమున్నది. నేను నా దాసులకు సమీపములో యున్నానని, వారి దుఆలను వింటానని అల్లాహ్ తఆలా తెలిపిన తరువాత కూడ అతడు దగ్గరికి రానిచో, దుఆలను విననిచో మన ప్రయత్నములలో, మన పరిస్థితులలో ఎక్కడో ఒక చోట లోపమున్నదని తెలుసుకోవలెను.

హజ్రత్ మసీహ్ మౌవూద్ (అ) ఇట్లు తెలిపేవారని హజ్రత్ ముస్లిహ్ మౌవూద్ (రజి) ప్రస్తావించిరి. రెండు రకాల యాచకులుంటారు. ఒకరు నామమాత్ర యాచకులు. మరొకరు మొండి యాచకులు. నామమాత్ర యాచకుడు ఒకరి ద్వారమున చేరి, ఏమైనా దానము చేయమని అడుగును. ఎవరైనా ఏమైనా ఇచ్చినచో సరే. లేనిచో రెండు మూడు సార్లు అడిగి వెళ్లిపోవును. కాని మొండి యాచకుడు దానము లభించనంత వరకు తిరిగి పోడు. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం మానవుడు మొండి యాచకుడు కావలెనని అనేవారు. యాచించు చుపోవలెను, దేవుని ఆస్థానములో దృఢసంకల్పముతో తిష్టవేయవలెను, ఇక ఈ విషయము కొరకు దుఆ చేయకూడదని దేవుడు సూచించనంత వరకు లేచిపోకూడదు. కాని ప్రయత్నమును కూడ ఎన్నడు వీడకూడదని గుర్తుంచుకొనుము. దుఆతో పాటు ప్రయత్నము అనివార్యము. వరుసగా సదా ప్రయత్నము, దుఆ చేయుట అల్లాహ్ తఆలా శుభములను ఆకర్షించును. దుఆతో పాటు ప్రయత్నము తప్పనిసరి. దుఆతో పాటు ప్రయత్నము చేయకపోవడం పూర్తిగా తప్పిదమని హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం తెలిపేవారు. ఇటువంటి వ్యక్తి దుఆ అతని ముఖమున కొట్టబడును. కేవలం దుఆ చేయుచు, ప్రయత్నించని, దుఆతో పాటు ప్రయత్నమును కలపని వ్యక్తి దుఆ ఆమోదించబడదు. ఎందుకనగా దుఆతో పాటు ప్రయత్నము చేయకపోవడం దైవచట్టమును ఉల్లఘించుట, అతన్ని పరీక్షించడమగును. దాసులు పరీక్షించవలసని స్థాయి దేవునిది కాదు. వరుసగా సదా మన స్థితులను అల్లాహ్ తఆలా అభీష్టము మేరకు మలచుకొంటూ, బాహ్య కోణములన్నిటిని అవలంబించుచు, దుఆ చేయు అనుగ్రహము అల్లాహ్ తఆలా మనందరికి కల్పించుగాక! *(ఆమీన్)*

ఖుత్బా జుమా చివరలో హుజూరె అన్వర్ గా॥ ఖ్రముజ్జియా తండ్రి గా॥ ముహమ్మద్ అలీ ని॥ కోట్ అబ్దుల్ మాలిక్, పాకిస్తాన్ గారిని 1 మార్చి 2016 తేదీన వ్యతిరేకులు షహీద్ చేసినారని తెలిపిరి. హుజూరె అన్వర్ వారి సద్గుణములు, సేలను వివరంగా ప్రస్తావించి, అంత్యక్రియ ప్రార్థన చదివింతునని ప్రకటించిరి.

❀❀❀

BOOK POST (PRINTED MATTER)

To,

.....................................................................

.....................................................................

.....................................................................